# రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించాలి

- సుపరిపాలన వేదిక అధ్యక్షుడు జస్టిస్ రెడ్డప్పరెడ్డి డిమాండ్
- స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
- నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని ప్రజల ముందుంచాలి




**మీడియాతో మాట్లాడుతున్న జస్టిస్ రెడ్డప్పరెడ్డి, పద్మనాభరెడ్డి, డాక్టర్ రావు చెలికాని**

**హైదరాబాద్:** రాజ్యాంగంలోని 243–ఐ అధికరణం ప్రకారం ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘాన్ని తక్షణం ఏర్పాటు చేయా లని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్(సుపరిపాలన వేదిక) అధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రెడ్డప్పరెడ్డి కోరారు. గురువారం లక్డీకాపూల్‌లోని సుపరిపాలన వేదిక కార్యాలయంలో సంఘం కార్యదర్శి యం.పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ రావు చెలికానితో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఆదాయంలో స్థానిక సంస్థలకు న్యాయమైన వాటా ఇవ్వడం, పంచాయతీల పన్ను, రుసుములతో వచ్చే ఆదాయాన్ని సక్రమంగా పంపిణీ చేయడం ద్వారా వాటిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆర్థిక సంఘం దోహదపడుతుందని చెప్పారు. తెలంగాణలో ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తూ జీవో విడుదలై మూడేళ్లు కావస్తున్నా అది పూర్తిస్థాయిలో కొలువుదీరలేదని ఆరోపించారు. కొత్త రాష్ట్రంలో ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసినా అధ్యక్షుడు, సభ్యులను నియమించలేదని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు చెప్పినట్టు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త పంచాయతీరాజ్ బిల్లును ప్రజల ముందుంచి వారి సలహాలు తీసుకున్న తర్వాతే అసెంబ్లీలో చట్టం చేయాలని అన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన 29 అంశాలను పంచాయతీలకు బదిలీ చేయాలని కోరారు. మూడంచెల పాలనా వ్యవస్థలో చివరిదైన స్థానిక సంస్థలు సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉంటాయని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాజ్యాంగాన్ని సవరించారని చెప్పారు. ఈ సవరణ స్థానిక సంస్థలను రాజ్యాంగబద్ధ సంస్థలుగా గుర్తించి, కోట్లాది మంది గ్రామీణుల జీవనస్థితులను మెరుగుపరచడానికి ఉద్దేశించిందని పేర్కొన్నారు. పంచాయతీలు స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలుగా పనిచేయడానికి వీలు కల్పించాలని, ఇందుకనుగుణంగా 29 అంశాలను వాటికి బదిలీ చేయాల్సి ఉందని అన్నారు. ఆ విధంగా జరిగినప్పుడే 73వ రాజ్యాంగ సవరణ ఉద్దేశాలు నెరవేరినట్లు అవుతుందని చెప్పారు. పంచాయతీలకు అధికారాలు, నిధులు బదిలీ చేయకపోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు నిధులు, విధులు, సిబ్బందిని ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.


సాక్షి SAKSHI TELUGU DAILY
Fri, 29 December 2017
epaper.sakshi.com//c/24936069

# 'గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ హక్కులను బదిలీ చేయాలి'

**ఖైరతాబాద్, డిసెంబర్ 28 (ఆంధ్రజ్యోతి):** రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన హక్కులను ఇవ్వకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం వాటికి 29 అంశాలను బదిలీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. లక్డీకాపూల్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు జస్టిస్ రెడ్డప్పరెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రావు చెలికాని, కార్యదర్శి పద్మనాభరెడ్డి మాట్లాడారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సుప్రీం కోర్టు సూచనల మేరకు రిజర్వేషన్లను 50శాతానికి మించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Fri, 29 December 2017
epaper.andhrajyothy.com//c/24937389

# Place PR Bill in public domain: FGG

OUR BUREAU

**Hyderabad:** Forum for Good Governance on Thursday demanded that the government place the draft of the new Panchayat Raj Bill in the public domain to enable all the stakeholders to give their views on it.

Addressing the media, FGG President Justice Reddappa Reddy, Vice-President Rao Chelikani and Secretary M Padmanabha Reddy said the government has been proposing several reforms in the new Act and there was need to examine them by the stakeholders.

Padmanabha Reddy stressed the need for complying with the Supreme Court orders on reservations in panchayat raj bodies. He said unless government provided funds to the local bodies, there would be no use in enacting the new Act.

The gram panchayats should get 29 types of powers as per the Constitution. But the State government had so far given them only 10 powers. This aspect came to light through the RTI query.

The FGG leaders accused the government of ignorning the sarpanches. The sarpanches were not invited to take part in programmes like distribution of fish seed and sheep, they said.

Padmanabha Reddy said the State government should appoint State Finance Commission for determining the devolution of funds to the local bodies. The Central Finance Commission has given 42 per cent of funds to the States and in the same way the State Finance Commission should determine the devolution of funds to the local bodies, he said.

He said that if the SFC was formed, the Greater Hyderabad Municipal Corporation would have got Rs 5,000 crore per annum as capital grant. As the SFC was not formed, the local bodies were at the mercy of the government in getting the funds. The local bodies should get funds as their right and not as mercy.

The High Court has directed the government to form the State Finance Commission in October this year. Though the SFC was formed, staff was not appointed for it.

THE HANS INDIA Fri, 29 December 2017
epaper.thehansindia.com//c/24936097